బాధిత కుటుంబాలకు పెద్ది పరామర్శ

నర్సంపేటరూరల్: మోహన్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న పెద్ది

నర్సంపేటరూరల్/నెక్కొండ/చెన్నారావుపేట, డిసెంబర్ 3: నర్సంపేట మండలం నాగుర్లపల్లికి చెందిన మాజీ సర్పంచ్ గంగాడి తిరుపతిరెడ్డి తండ్రి మోహన్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని మంగళవారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. అదేవిధంగా రాజుపేట మాజీ సర్పంచ్ దఫ్రూనాయక్ సోదరుడి కుమారుడు బానోత్ రాజు ఇటీవల మృతి చెందగా, కుటుంబ సభ్యులను పెద్ది పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ బాధ్యులు మోతె పద్మనాభరెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, మచ్చిక నర్సయ్యగౌడ్, కడారి కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ బాదావత్ వీరేంద్రనాయక్, నాయకులు కోతి చలం, రమేశ్, శ్రీను, వెంకటేశ్, తిరుపతి పాల్గొన్నారు.

అలాగే, నెక్కొండ మండలం దీక్షకుంటకు చెందిన మాజీ ఎంపీటీసీ లింగాల అజయ్ తండ్రి పెద్ద రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను పెద్ది పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ జాటోత్ రమేశ్, న్యాయవాది కొమ్ము రమేశ్‌యాదవ్, మాజీ జడ్పీటీసీ లావుడ్యా సరోజా హరికిషన్, మాజీ వైస్ ఎంపీపీ దొణికెన సారంగపాణి, బీఆర్ఎస్ నాయకులు ఓంకార్, జల్లి సురేశ్, రవి, వెంకటరమణ ఉన్నారు. చెన్నారావుపేటకు చెందిన వజ్జెంతి రాజు ఇటీవల మృతి చెందగా, మృతుడి చిత్రపటానికి సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెద్ది వెంట బీఆర్ఎస్ మండల నాయకులు బాల్నె వెంకన్న, కంది కృష్ణచైతన్యరెడ్డి, కుండె మల్లయ్య, కుమారస్వామి, రఫీ, జున్నుతులు మహేందర్‌రెడ్డి, హంస విజయరామరాజు, శ్రీధర్‌రెడ్డి, కుసుమ నరేందర్ పాల్గొన్నారు.

'రూ. 18 వేల వేతనం చెల్లించాలి'

రాయపర్తి, డిసెంబర్ 3: ఆశ కార్యకర్తలకు రూ. 18 వేల వేతనం చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసుమాధవి, జిల్లా కార్యదర్శి రామస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో మంగళవారం ఆశ వర్కర్లు ప్రాథమిక వైద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. వారి వెంట సీఐటీయూ మండల కార్యదర్శి సాంబయ్య, ఆశ వర్కర్ల సంఘం నాయకులు చైతన్య, నాగమణి, కల్యాణి ఉన్నారు.

BEFORE THE HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT HYDERABAD
F.A.No. 287 of 2024
Between:
M/s. J.K.Constructions, Rep.by its Managing Partner
.. Appellant/Opposite party No.2
AND
Janga Komuraiah and Another
..Respondents/Complainant/OP-1
To,
Janga Komuraiah, S/o. Sri Vodaiah, Age: 68 years, Occu: Rtd.Employee, R/o.Flat No.202, Vidhathri Towers, Ram Nagar, Hanamkonda 506001, Warangal City & Dist.
NOTICE
Take notice that the above named Appellant M/s. J.K.Constructions, Rep.by its Managing Partner Kasagani Jagadeeshwar, S/o. Late. K.Sarangapani, Age: 38 years, Occu:Business, R/o.H.No.2-4-1224/2, Vidyanagar, Hanamkonda, Warangal District, filed the above appeal against the orders of the District Consumer Disputes Redressal Commission-Warangal in C.C.No.121 of 2018 dated: 27-03-2024, vide F.A.No.287 of 2024 before the Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission, Hyderabad. The above appeal is coming for your appearance on 11-12-2024 and you are arrayed as Respondent No.1 in the above appeal.
Therefore, you are hereby called upon to appear in person or through an advocate before the Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission, Hyderabad on 11-12-2024 at 10.30 am., in the above matter, otherwise the matter will be decided in accordance with law by setting you exparte.
Sd- **P. LAKSHMAN GOUD,**
Advocate, Ph: 98488 44177

ఆయుర్వేదంపై అవగాహన కల్పించాలి

గీసుగొండ, డిసెంబర్ 3: ఎలుకుర్తిలోని ప్రభుత్వ ఆయుర్వేదిక్ సెంటర్‌ను వైద్యాధికారి ప్రమీలా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, మందులను పరిశీలించి సూచనలు చేశారు. ఆయుర్వేద వైద్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట డాక్టర్ రాజు ఉన్నారు.

8న హైదరాబాద్‌లో సాహిత్య సభలు

పోచమ్మమైదాన్, డిసెంబర్ 3: తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ అస్తిత్వ సాహిత్యం, వర్తమాన సందర్భంపై ఈ నెల 8న హైదరాబాద్ రవీంద్రభారతి సమావేశ మందిరంలో పదేండ్ల సాహిత్య సభలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే, సాయంత్రం పుస్తకావిష్కరణలు, కవి సమ్మేళనం నిర్వహిస్తారని, కవులు, సాహితీవేత్తలు పాల్గొనాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **MOHAMMED HANEEFUDDIN S/o MOHAMMED MUNEERUDDIN** (New Name) H.No: 16-11-451/44, Chinthal, Warangal, Warangal Dist. TG, Changed my name from **MOHAMMAD HANEEFUDDIN S/o MUNEERUDDIN** to **MOHAMMED HANEEFUDDIN S/o MOHAMMED MUNEERUDDIN** for all purpose.
NTW-000

CHANGE OF NAME
I, **BOKKA LAXMI** W/o **BOKKA KRISHNA @ CHILUMULA RAJESWARI** D/o **CHILUMULA NARSAIAH** R/o H.No. 10-113/8, Vill: Palakurthy, Mdl: Palakurthy, Jangaon Dist TG, There fore above said both names **BOKKA LAXMI** and **CHILUMULA RAJESWARI** bearing to me only and I am One and same person.

CHANGE OF NAME
I, **NALLATHEEGALA MANASWINI W/o NALLATHEEGALA RAGHUNATH** H.No: 7-1-364/15, Padmakshi Colony, Hanamkonda, Hanumakonda Dist. Pin-506001. TG, Here by declare that. Changed my name from **CHAPARTHY KAVITHA D/o CHAPARTHY KANKAIAH** to **NALLATHEEGALA MANASWINI W/o NALLATHEEGALA RAGHUNATH** for all purpose.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

దివ్యాంగులను గౌరవంగా చూడాలి

- సానుకూల దృక్పథం కలిగి ఉండాలి
- మనోధైర్యంతో ముందుకెళ్లాలి
- కలెక్టర్ సత్యశారద
- ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

వరంగల్ చౌరస్తా: జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్ సత్యశారద

వరంగల్‌చౌరస్తా, డిసెంబర్ 3: దివ్యాంగులను గౌరవంగా చూసుకోవడం మనందరి బాధ్యత అని కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కాకతీయ మెడికల్ కళాశాల ఎన్నారై ఆడిటోరియంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి వరలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆమె హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రతి ఒక్కరూ దివ్యాంగులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారిపై సానుకూల దృక్పథం కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. దివ్యాంగుల్లో మనోధైర్యం ఎక్కువగా ఉంటుందని, అదే వారిని అనుకున్న లక్ష్యం చేరుకునేలా చేస్తుందన్నారు. జీవాంజీ దీప్తి స్ఫూర్తితో చాలామంది పిల్లలు క్రీడలపై ఆసక్తి కనబరుస్తున్నారని గుర్తుచేశారు. వారిని అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంజీఎం దవాఖానలో వైద్య సేవల కోసం వచ్చే దివ్యాంగులకు ప్రత్యేక ఓపీ ఉంటుందన్నారు. అనంతరం దివ్యాంగులకు నిర్వహించిన క్రీడల్లో విజయం సాధించిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డీసీపీ రవీందర్, డీఆర్వో విజయలక్ష్మి, డీఆర్డీవో కౌసల్యాదేవి, డీఎంహెచ్‌వో సాంబశివరావు, ఎంజీఎం ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్, కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్‌కుమార్‌రెడ్డి, స్వచ్ఛంద సంస్థలు, దివ్యాంగుల అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

బ్యాటరీ సైకిళ్ల పంపిణీ

రాయపర్తి/నెక్కొండ/దుగ్గొండి/నల్లబెల్లి/కాశీబుగ్గ: రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నలుగురు దివ్యాంగులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి బ్యాటరీ సైకిళ్లను అందజేశారు. దివ్యాంగుల్లో మనోధైర్యం నింపడానికి సైకిళ్లు అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు సురేంద్రనాథ్ రాథోడ్, సాయికిరణ్, అనిల్ పాల్గొన్నారు. నెక్కొండలోని అంబేద్కర్ భవన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. సమాఖ్య అధ్యక్షురాలు పొన్నాల విజయ, ప్రధాన కార్యదర్శి కొత్వాల రమాదేవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏపీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ దివ్యాంగులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. వైకల్యం శరీరానికి మాత్రమే కానీ మనసుకు కాదన్నారు. ఆత్మస్థైర్యంతో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో సీఏలు మహేందర్‌రెడ్డి, వెంకటేశ్, అనంతుల వీరేశ్, శ్వేత పాల్గొన్నారు. దుగ్గొండిలోని హైస్కూల్ నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. పట్టుదల ఉంటే అసాధ్యమంటూ ఏదీ లేదన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు ఎ.రామస్వామి, శ్రీనివాస్, రవి, గీత, భాస్కర్, అరుణ, కృష్ణ పాల్గొన్నారు. నల్లబెల్లిలో దివ్యాంగుల ఫోరం మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించుకున్నారు. బీహెచ్‌పీఎస్ సంఘం మండల అధ్యక్షుడు పులి రమేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు రూ. 6 వేల పింఛన్ అందించాలని కోరారు. కాసర్ల సాంబరెడ్డి, అనుముల మల్లారెడ్డి, సాంబయ్య, విజయ్, అరుణ పాల్గొన్నారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కాశీబుగ్గలోని మదర్ థెరిస్సా చారిట్రబుల్ ట్రస్ట్‌లో దివ్యాంగులు, వయో వృద్ధులతో వరంగల్ జిలా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్ సరదాగా గడిపారు. ఈ సందర్భంగా వారిలో మనోధైర్యం కల్పించారు. దివ్యాంగులకు సేవలు అందిస్తున్న సిబ్బందిని ప్రశంసించారు. అనంతరం పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అలాగే, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లిలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రెండు నెలల్లో దివ్యాంగుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

బ్యాటరీ సైకిళ్లు అందజేస్తున్న పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి

ఏడాది కాంగ్రెస్ పాలనపై చార్జిషీట్

కాంగ్రెస్ ప్రజా పాలన విజయోత్సవాలపై బీజేపీ మండిపాటు

చార్జిషీట్ రిలీజ్ చేస్తున్న బీజేపీ శ్రేణులు

గిర్మాజీపేట, డిసెంబర్ 3: ఏం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం సంబురాలు జరుపుకుంటుందో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాలనను ఎండగడుతూ బీజేపీ వరంగల్‌లో మంగళవారం చార్జిషీట్ రిలీజ్ చేసింది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకా?, రూ. 46 వేల కోట్లు అప్పు తెచ్చినందుకా..?, ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేసినందుకా?, ఏ వర్గాన్ని ఆదుకున్నారని వేడుకలు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. ఆడబిడ్డలకు రూ. 2500 ఇచ్చారా?, నిరుద్యోగులకు భృతి ప్రకటించారా?, రైతులందరికీ రుణమాఫీ చేశారా? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ మండిపడ్డారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ గారడీ చేసి అధికారంలోకి వచ్చిందని మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ దుయ్యబట్టారు. మంత్రి కొండా సురేఖ వరంగల్ ప్రజలను పట్టించుకోవడం లేదని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ధ్వజమెత్తారు.

విలీన గ్రామాల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే నాగరాజు

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

కాశీబుగ్గ/నయీంనగర్/వర్ధన్నపేట, డిసెంబర్ 3: గ్రేటర్ వరంగల్‌లో విలీనమైన గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వరంగల్ 14వ డివిజన్‌లోని బాలాజీనగర్ జంక్షన్‌లో రూ. 67 లక్షల వ్యయంతో నిర్మించిన జంక్షన్ సుందరీకరణ పనులను మంగళవారం ప్రారంభించారు. అనంతరం డివిజన్‌లో రూ. 3.40 కోట్లతో సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ సత్యశారద, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కార్పొరేటర్ సులోచన పాల్గొన్నారు. అలాగే, 3వ డివిజన్‌లో రూ. 3 కోట్లతో సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 14వ డివిజన్‌లోని సుందరయ్యనగర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు న్యాయవాది గంధం శివ తల్లిదండ్రులు గంధం సారమ్మ, గోపాల్ జ్ఞాపకార్థం ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణీ చేశారు. గ్రేటర్ వరంగల్56వ డివిజన్‌లోని సురేంద్రపురి కాలనీ నుంచి కొండా మురళి గెస్ట్‌హౌస్ వరకు రూ. 72 లక్షలతో సీసీరోడ్డు, డైనేజీ, ద్వారాకసాయి కాలనీలో రూ. 30 లక్షలతో సీసీరోడ్డు, డైనేజీ పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు మంగళవారం శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్ సునీల్ పాల్గొన్నారు. కాగా, ఎమ్మెల్యేకు స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్ ఫొటో లేకపోవడంతో ఇప్పటి నుంచే గ్రూపు రాజకీయాలు మొదలైనట్లు స్థానికులు చర్చించుకున్నారు. అలాగే, వర్ధన్నపేటలోని అంబేద్కర్ సెంటర్ నుంచి మున్సిపాలిటీ కార్యాలయం వరకు 2కే రన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ పాల్గొన్నారు. ఇల్లంద ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు.

హౌసింగ్ బోర్డు భవనం రోడ్డు మూసివేత

గోడను తొలగించిన బల్దియా అధికారులు

గోడను కూల్చివేస్తున్న అధికారులు

వరంగల్‌చౌరస్తా, డిసెంబర్ 3: రాంఖీ విల్లాస్‌లో కాలనీవాసులు రోడ్డుకు అడ్డుగా నిర్మించిన గోడను మంగళవారం అధికారులు కూల్చివేశారు. 2007లో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 32 ఎకరాల భూమిని రాంఖీ డెవలపర్స్‌కు కట్టబెట్టింది. 1.6 ఎకరాల్లో జీ ప్లస్ టు విధానంలో మూడు బాకుల్లో 102 సింగిల్ బెడ్‌రూం నిర్మాణాలు చేపట్టి ఇవ్వాలని నిబంధన ఉంది. భవన నిర్మాణం పూర్తి చేసి 2023లో హౌసింగ్ బోర్డుకు అప్పగించారు. ఈ భవనంలో ప్రస్తుతం తాత్కాలికంగా నర్సింగ్ విద్యార్థులకు వసతిని ఏర్పాటు చేశారు. మంగళవారం రాంఖీలో నివాసముంటున్న కాలనీవాసులు వరంగల్ రైల్వేస్టేషన్ వైపు ప్రహరీకి గేటు ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తూ భవనం ప్రధాన దారికి అడ్డుగా గోడ నిర్మించారు. విషయం తెలుసుకున్న హౌసింగ్ బోర్డు ఇంజినీరింగ్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని నిర్మాణాన్ని తొలగించాలని కాలనీవాసులకు సూచించినా పట్టించుకోలేదు. ఈ విషయాన్ని హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ వైస్ చైర్మన్ వీపీ గౌతమ్ దృష్టికి తీసుకెళ్లారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అంకమ రావు ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు.

లింగాపురం విద్యార్థికి అభినందనలు

ప్రజెంటేషన్ ఇస్తున్న వినయ్‌కుమార్

చెన్నారావుపేట, డిసెంబర్ 3: ముంబైలోని నెహ్రూ సైన్స్ సెంటర్‌లో జాతీయ సైన్స్ సెమినార్ నిర్వహించారు. ఇందులో మండలంలోని లింగాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థి బూర వినయ్‌కుమార్ పాల్గొని ప్రముఖుల అభినందనలు పొందాడు. ఈ సందర్భంగా పాఠశాలలో మంగళవారం విద్యార్థిని అభినందించారు. అనంతరం హెచ్ఎం జయ మాట్లాడుతూ ముంబైలో మూడు రోజులపాటు జరిగిన సెమినార్‌లో కృత్రిమ మేధస్సు-సంభావ్యతలు, ఆందోళనలు అంశంపై వినయ్‌కుమార్ ప్రజెంటేషన్ ఇచ్చి వేదికపై ఉన్న శాస్త్రవేత్తల మన్ననలు పొందినట్లు తెలిపారు. వినయ్‌కుమార్‌తోపాటు గైడ్ టీచర్ పరమేశ్వర్‌కు ప్రశంసాపత్రం, సెమినార్ కిట్ అందజేశారు. కార్యక్రమంలో టీచర్లు రమణయ్య, సురేశ్, ఇంద్రకరుణాకర్‌రెడ్డి, వీరస్వామి పాల్గొన్నారు.

'శ్రీకాంతాచారి ఆశయాలు కొనసాగిస్తాం'

నల్లబెల్లి, డిసెంబర్ 3: అమరుడు శ్రీకాంతాచారి ఆశయాలను కొనసాగిస్తామని తెలంగాణ ఉద్యమకారులు నినదించారు. మండలకేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో మంగళవార శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి టఫ్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టఫ్ జిల్లా కార్యదర్శి భట్టు సాంబయ్య, డివిజన్ అధ్యక్షుడు బొట్ల పవన్, ఉపాధ్యక్షుడు గూబ రాజు, మండల అధ్యక్షుడు భాస్కర్, కుమారస్వామి, పులి రమేశ్, కే కుమారస్వామి, రవి, నాగిరెడ్డి, అరుణ్, పాషా పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరిపై కేసు

చెన్నారావుపేట, డిసెంబర్ 3: గంజాయి తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినటట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని నెక్కొండ-నర్సంపేట ప్రధాన రహదారిలో అమీనాబాద్ మోడల్ స్కూల్ వద్ద పోలీసులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. నెక్కొండ నుంచి వస్తున్న ఆటోలో ఇద్దరు అనుమానాస్పంగా కనిపించారు. వారిని తనిఖీ చేయగా, సుమారు 7 కిలోల గంజాయి లభించింది. స్వాధీనం చేసుకొని, ఒడిశా రాష్ట్రానికి చెందిన సిమాచల్, సుదస్నాపై కేసు నమోదు చేసిట్లు నెక్కొండ సీఐ చంద్రమోహన్ తెలిపారు.

ఇద్దరు ఎస్సైలు బదిలీ

సుబేదారి, డిసెంబర్ 3: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న ఇద్దరు ఎస్సైలను సీపీ అంబర్ కిశోర్‌ఝా బదిలీ చేశారు. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రూరల్ మహిళా పీఎస్ (సుబేదారి)లో పని చేస్తున్న జి.శ్రీదేవిని తరిగొప్పుల, నల్లబెల్లిలో పని చేస్తున్న టి.ప్రశాంత్‌బాబును గీసుగొండకు బదిలీ చేశారు.

మాట్లాడుతున్న గోనె యువరాజు

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి

చెన్నారావుపేట, డిసెంబర్ 3: ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12న చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షుడు లలిత పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేవంలో ఆయన మాట్లాడారు. జాబ్‌చార్ట్ ప్రకారమే పనులు చేయించాలని, పారితోషికం లేని పనులను చేయించొద్దన్నారు. టార్గెట్ల పేరుతో ఆశ వర్కర్లను వేధించొద్దని కోరారు. లెప్రసీ, పల్స్ పోలియో, టీబీ సర్వేల డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ డివిజన్ నాయకులు తడిగొప్పల రణదీష్, సాలమ్మ, మాధవి, రాధిక, ప్రేమలత, రేణుక పాల్గొన్నారు.

శివశంకర్‌కు నియామక పత్రం అందజేస్తున్న బయ్యాస్వామి

ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా బిల్లా శివశంకర్

కాశీబుగ్గ, డిసెంబర్ 3: కాశీబుగ్గకు చెందిన బిల్లా శివశంకర్‌ను ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు బయ్యాస్వామి తెలిపారు. ఈ సందర్భంగా కాశీబుగ్గలో మంగళవారం రాత్రి శివశంకర్‌కు నియామక పత్రం అందించి సన్మానించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన వారికి శివశంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

పీహెచ్‌సీకి మందులు సరఫరా చేయాలి

గీసుగొండ, డిసెంబర్ 3: ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పూర్తిస్థాయిలో మందులు సరఫరా చేయాలని, సరిపడా మందులు లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు కార్పొరేటర్ సుంకరి మనీషా అన్నారు. మంగళవారం ఆమె వరంగల్ 16వ డివిజన్ కీర్తినగర్ కాలనీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వైద్యులు సమయపాలన పాటించాలన్నారు.

ఎయిర్‌పోర్టు పనులపై సమీక్ష

ఖిలావరంగల్, డిసెంబర్ 3: మామునూరు ఎయిర్‌పోర్టు పనులపై కలెక్టరేట్‌లో మంగళవారం కలెక్టర్ సత్య శారద సమీక్షించారు. ఢిల్లీ నుంచి వచ్చిన నిపుణుల బృందం ఆప్టికల్ సర్వే నిర్వహించిందని కలెక్టర్ తెలిపారు. ఎయిర్‌పోర్టు నిర్మాణానికి మామునూరు అనువైన ప్రదేశమని ఆర్కిటెక్ డీజీఎం మల్లిక తెలిపారు. సమావేశంలో ఏజీఎం సివిల్ ఇంజినీర్ జీ నటరాజ్, శ్రీనివాస్ భార్గవ్, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఖిలావరంగల్ తహసీల్దార్ నాగేశ్వరావు పాల్గొన్నారు.

టీఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె నోటీసు

పర్వతగిరి, డిసెంబర్ 3: సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు డిసెంబర్ 9 నుంచి చేపట్టనున్న నిరవధిక సమ్మె నోటీసును పర్వతగిరి టీఎస్ఎస్ఏ జాక్ ఆధ్వర్యంలో ఎంఈవో గాయపు లింగారెడ్డికి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు ప్రవీణ్, శ్రీనివాస్, లోకేశ్, అశోక్, శిల్ప, జయరాజ్, సారయ్య పాల్గొన్నారు.

7 నుంచి క్రీడా పోటీలు

సంగెం, డిసెంబర్ 3: సీఎం కప్-2024 క్రీడా పోటీలు ఈ నెల 7 నుంచి జనవరి 2వ తేదీ వరకు 36 ఈవెంట్లలో జరగనున్నట్లు మండల ప్రత్యేకాధికారి వేదవతి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఆమె కార్యదర్శులు, పీఈటీలతో సమీక్షించారు. ఈ నెల 7, 8వ తేదీల్లో గ్రామస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించాలన్నారు. ఈ నెల 6లోగా ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఎంపీడీఓ రవీందర్, ఎంఈవో రాము పాల్గొన్నారు.

మంత్రి ఇలాకాలో నో అర్బన్ డే

వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేటకే అభివృద్ధి పనులు పరిమితం

వరంగల్, డిసెంబర్ 3: ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాల్లో మంగళవారం బల్దియా ఆధ్వర్యంలో అర్బన్ డే ఉత్సవాలు గ్రేటర్ అంతా జరగలేదు. నాలుగు నియోజకవర్గాలకు విస్తరించి ఉన్న గ్రేటర్ కార్పొరేషన్‌లో రెండు నియోజకవర్గాలకే అర్బన్ సంబురం పరిమితమైంది. అర్బన్ డే పేరిట గ్రేటర్ అధికారులు రూ. 9 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు పశ్చిమ, వర్ధన్నపేట నియోజకవర్గాల్లోనే చేశారు. మంత్రి కొండా సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న తూర్పు నియోజవర్గాన్ని గ్రేటర్ అధికారులు అర్బన్ డే గురించి పట్టించుకోలేదు. ఈ నియోజకవర్గం పూర్తిగా గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నప్పటికీ ఒక్క అభివృద్ధి పనికీ శ్రీకారం చుట్టలేదు. వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన గుండు సుధారాణి మేయర్‌గా ఉన్నప్